495) మాళవిగౌళ/ఖమాసు

ప॥ నీచిత్త మిందరినేరుపునేరమి। తోచి కాచి యిటు తుద కీడేర్చె॥

చ॥ దేవతలపాలు తీరనిపుణ్యము। ఆవల బాపం బసురలది।
భావింప మనుజులపాలివి రెండును। శ్రీవల్లభ నీసేసినమాయ॥

చ॥ వేదశాస్త్రములు విజ్ఞానమూలము। ఆది నసత్యము లజ్ఞానమూలము।
సాధింప రెండును జగత్తుమూలము। భేదించి యివి నీపెరరేపణలు॥

చ॥ కావింప గర్మము కాయముచేతిది। భావముచేతిది పరమము।
తావుల రెండును దప్పనిప్రకృతివి। శ్రీవేంకటేశ్వర చేతలు నీవి॥